గ్రహస్థితి: మేషంలో బుధుడు; వృషభంలో రవి శుక్రులు; కర్కాటకంలో చంద్రుడు; సింహంలో రాహువు ; కన్యారాశిలో గురువు; మకరంలో శని; కుంభంలో కుజ, కేతువులు సంచరిస్తున్నారు.

## మేషరాశి

ఈ మాసంలో ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదాపడతాయి. గృహంలో వస్తువులు పోయే ఆస్కారం ఉంది. జాగ్రత్త వహించండి. అందరితో కలిసి విందులు వినోదాలలో పాల్గొంటారు. దుష్టసహవాసం కారణంగా అధికంగా ధనం ఖర్చు అవుతుంది. ఆర్థిక, ఆరోగ్య సమస్యలు అధికంగా ఉంటాయి. ప్రత్యర్థుల పట్ల మెలకువగా ఉండాలి. ఇంట్లో ప్రశాంతత లోపిస్తుంది. లక్ష్యసాధనకు , ఆదాయాభివృద్ధికి విశేషంగా ప్రయత్నిస్తారు. మొదటివారం స్వల్పమార్పు, రెండోవారం వృథాశ్రమ, మూడోవారం ఆందోళన, నాలుగోవారం మిశ్రమానందం.

## వృషభరాశి

ఈ రాశివారికి ఈ నెలలో వృత్తి ఉద్యోగాల్లో సంతృప్తి లభిస్తుంది. ఎండతీవ్రత వల్ల అనారోగ్యం కల్గుతుంది. ఆత్మవిశ్వాసం ధైర్యసాహసాలతో చేయు ప్రయత్నాలు జయప్రదమవుతాయి. సోదరీసోదరులతో స్వల్ప అభిప్రాయాలు, ప్రత్యర్థులు కల్పించే చిక్కుల నుండి బయటపడతారు. భార్య వల్ల ఆర్థిక లాభం, నూతన వాహనయోగం, క్షేత్రదర్శనం మేలు చేస్తుంది. నూతన వ్యక్తుల పరిచయం సంతృప్తినిస్తుంది. మొదటివారం అనారోగ్యం, రెండోవారం వాహనయోగం, మూడోవారం క్షేత్ర దర్శనం, నాలుగోవారం నూతన పరిచయాలు.

## మిధునరాశి

ఈ మాసంలో ఈ రాశివారికి వృత్తిలో పెద్దల నుంచి అపనిందలు, పిల్లల విద్య, వృత్తి , వివాహం, అరోగ్య విషయాలలో అభివృద్ధి శుభపరిణామలు కనిపిస్తాయి. సంతాన ప్రాప్తికి అవకాశం ఉంది. గృహం తదితర ఆస్తుల క్రయవిక్రయలు. పశు, పక్షుల పెంపకం తదితర వ్యాపారాలు లాభిస్తాయి. బంధు మిత్రులు కొన్ని వివాదాలు సృష్టిస్తారు. ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో విజయం సాధిస్తారు. మొదటివారం ఆనందం, రెండోవారం ఆందోళన, మూడోవారం ధనాదాయం, నాలుగోవారం క్రయవిక్రయాలు.

## కర్కాటకరాశి

ఈ రాశివారికి వివేదీ వ్యవహారాలు, ఉన్నత విద్యాభ్యాసానికి అనుకూలత, కుటుంబంలో శుభకార్యాలు జరిగే అవకాశం ఉంది. పెద్దల ఆరోగ్యం ఆందోళన కల్గిస్తుంది. బంధువుల సహకారం వున్నా కొన్ని పనులు వాయిదా పడతాయి. అతి స్వల్ప ఫలితాలకు అధికశ్రమ, శిరోవేదన, దంత, కీళ్ల సమస్యలు ఇబ్బంది పెడతాయి. పుణ్యక్షేత్ర యాత్రలు, అవివాహితుల వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. దీర్ఘ ఆలోచనను, ధనాన్ని అదుపు, పొదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. మొదటివారం అనారోగ్యం, రెండో వారం స్వల్ప ఆదాయం, మూడో వారం శుభావార్త శ్రవణం, నాలుగోవారం దైవదర్శనం.

## సింహరాశి

ఈ మాసంలో స్నేహసంబంధాలకు, బంధుత్వానికి ప్రాధాన్యతిస్తారు. ఉమ్మడి వ్యాపారానికి అనుకూల్యం. వివాహది శుభకార్యాలలో చురుగ్గా పాల్గొంటారు. వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉపాధ్యాయులకు , రాజకీయ నాయకులకు గడ్డుకాలం. వెండి, బంగారు రాగి వర్తకులకు, తోటి మిత్రులే శత్రువులుగా పరిణమిస్తారు. మహిళలకు అనారోగ్య సమస్యలు. మొదటివారం వృథా ప్రయాణం, రెండో వారం ఆనందం, మూడోవారం శుభవార్త, నాలుగోవారం మిశ్రమ ఆనందం.

## కన్యారాశి

ఈ రాశి వారికి ఈ మాసంలో ఆర్థిక పరిస్థితి కొంత నిరాశ పరచినా అవసరాలు తీరుతాయి. కుటుంబ సమస్యలు ఎన్ని ఎదురైనా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతారు. ఆలోచనలు, ఆచరణలు స్థిరంగా ఉంటాయి. భర్త ప్రోత్సహం వల్ల బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తారు. కొత్త రుణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. సంగీత, నృత్య కళాకారులకు, రిటైర్డు ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి శుభవార్తా శ్రవణం, మహిళలకు రాజకీయ నాయకులకు ఉన్నత పదవీయోగం, మొదటివారం వ్యవహారజయం, రెండో వారం అనారోగ్యం, మూడోవారం ఆందోళన, నాలుగోవారం వాహనయోగం.

## తులారాశి

ఈ రాశివారికి అన్నీ ప్రతికూల ఫలితాలే. వృత్తి ప్రవృత్తులలో అధికారుల ఒత్తిడి, చిక్కులు అనవసరపు తగాదాలు, కుటుంబ కలతలు ఆందోళన కల్గిస్తాయి. ఒంటరి ప్రయాణం వల్ల చిక్కులు అధికమవుతాయి. మనస్సు పెట్టి పనిచేస్తే మంచిది. అపనిందలు, అవమానాలకులోను కావల్సి వస్తుంది. మహిళలకు మంచి అవకాశాలే అందివస్తాయి. విద్యార్థులకు, చిన్నపిల్లలకు అనారోగ్య సమస్యలు, మొదటివారం ధనలాభం, రెండో వారం జయం, మూడో వారం వృథా శ్రమ, నాలుగో వారం ఆనందం.

## వృశ్చిక రాశి

ఈ మాసంలో వీరికినూతన ఆలోచనలు ఆచరణలోకి వస్తాయి. రెవెన్యూ, బ్యాంకు, సినీ తారలకు, సంగీత నృత్య కళాకారులకు, పత్రికా విలేఖరులకు, రచయితలకు అకస్మిక ధనలాభం, మహిళలకు రాజకీయంగా మంచి గుర్తింపు వస్తుంది. న్యాయావాదులు, రాజకీయ నాయకులు చేసే సుదీర్ఘ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు గొంతు సమస్యలు, నిరుద్యోగులకు, అవివాహితులకు చేయు వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. మొదటివారం అధికశ్రమ రెండోవారం అకస్మిక ప్రయాణాలు, మూడో వారం ఆనందం, నాలుగోవారం సంతోషం.

## ధనూ రాశి

ఈ మాసంలో ఈ రాశి వారు ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి. ప్రభుత్వ కార్పొరేషన్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అధికారుల ఒత్తిడి, ఇంట్లో కుటుంబ సభ్యుల ప్రోత్సహం కరువౌతుంది. అపనిందలు, అనారోగ్యం, మానసికంగా క్రుంగదీస్తుంది. మహిళలు, రాజకీయంగా బాగా ఎదుగుతారు. సినీతారలకు నిర్మాతలకు మధ్య అభిప్రాయభేదాలు ఏర్పడుతాయి. మొదటివారం అధికశ్రమ, రెండో వారం అకస్మిక ప్రయాణాలు, మూడో

వారం ఆనందం, నాలుగోవారం సంతోషం.

**మకరరాశి**

ఈ మాసంలో ఈ రాశివారికి స్థిరాస్థి వ్యవహారాలలో విజయం వరిస్తుంది. కొత్తమిత్రుల పరిచయాలు ఆనందాన్నిస్తాయి. మహిళలకు, రాజకీయనాయకులకు ప్రజావ్యతిరేకతతో పాటు మానసిక ఆందోళన, సినీ రంగ కళాకారులకు నిర్మాతలకు అదృష్టకాలం, అనారోగ్యం వల్ల ఆందోళనలు అధికమౌతాయి. ఆధ్యాత్మిక సేవ, చింతన పెరుగుతుంది. మొదటివారం జయం, రెండోవారం ఆందోళన, మూడోవారం ప్రయాణాలు, నాలుగోవారం చింతన.

**కుంభ రాశి**

ఈ రాశి వారికి ఈ మాసంలో సుదీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కోర్టు వ్యవహారాలు , స్థిరాస్థికి సంబంధించిన కార్యక్రమాలు కార్యరూపం దాలుస్తాయి. వివాహప్రయత్నాలు అనుకూలిస్తాయి. మానసిక ఆందోళనకై ఆధ్యాత్మిక సేవ, తీర్థయాత్ర ఎంతో మేలు చేస్తుంది. దైవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. తోటి మిత్రులే శత్రువులుగ పరిణమిస్తారు. మహిళలకు అనారోగ్య సమస్యలు, మొదటివారం ధనప్రాప్తి, రెండో వారం తీర్థయాత్ర, మూడోవారం వివాహ ప్రయత్నాలు, నాలుగోవారం అనారోగ్య.

**మీనరాశి**

ఈ రాశి జాతకులకు ఈ మాసంలో భార్యతో కలహం మానసిక ఆందోళనకు దారితీస్తుంది. కొత్తమిత్రుల పరిచయం కొంత సంతృప్తి నిచ్చినా భయం పట్టి పీడిస్తుంది. అవివాహితుల వివాహ ప్రయత్నాలు నెరవేరుతాయి. చిన్న పిల్లలకు, పెద్దలకు ఎండతీవ్రత వల్ల అనారోగ్యం కల్గుతుంది. కుటుంబంలో కలతలు, ప్రమాదాలు, అనారోగ్యం కల్గుతాయి. మాటలను అదుపులో ఉంచుకోవాలి. మొదటివారం స్థానమార్పు, రెండోవారం అకస్మిక ప్రయాణాలు మూడోవారం దైవదర్శనం, నాలుగోవారం అధిక్రమ.

**- టిటిడి సప్తగిరి సౌజన్యంతో**

# తిరుపతిలో ట్రాఫిక్ సమస్య - కొన్ని సూచనలు

తిరుపతి రోజు రోజుకు ఎంతో అభివృద్ధి చెందుతోంది. అయితే అభివృద్ధికి తగ్గట్టు ట్రాఫిక్ వ్యవస్థ రూపుదిద్దుకోలేదు. ఇటీవల కాలంలో ట్రాఫిక్‌జామ్స్ మరీ తీవ్రంగా వుంటోంది. ఈ పరిస్థితిలో తిరుపతి ట్రాఫిక్ నియంత్రణకు ఏం చేయాలంటే...

**1. ట్రాఫిక్ సిబ్బంది:**

తిరుపతిలో 1)కొర్లగుంట జంక్షను, 2)తీర్థకట్ట వీధిలో సాయిబాబా మందిరం 3) వివి మహల్ రోడ్డు ఖజానా బంగారు షాపు నుంచి గాయత్రి హాస్పిటల్ వరకు 4) భవాని నగర్‌లోని స్టేట్ బ్యాంకు జంక్షను నుంచి సాయిరాం వీధి జంక్షను వరకు 5) ఆర్టీ రోడ్డు గేటు నుంచి నేతాజీ రోడ్డు వరకు 6) బండ్ల వీధి , పెద్దకాపు వీధిలు కిక్కిరిసిన ట్రాఫిక్ వుండే ప్రాంతాలు. ఇక్కడ తగినంత మంది ట్రాఫిక్ పోలీసులను నియమించాలి. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి.

**2. బస్టాండ్‌లోనే మలుపు :**

ఆర్టీసి బస్టాండు ఔట్‌గేట్ వద్ద బస్సులు రోడ్డుపైకి వచ్చి మలుపు తిప్పుకుంటాయి. దీని వల్ల అక్కడ తరుచూ ట్రాఫిక్ అంతరాయం కలుగుతోంది. ఇది టిపి ఏరియా వరకు ప్రభావం చూపుతోంది. ఇదే దారిలో బస్టాండ్‌లోకి వెళ్లే యాత్రికులకు కూడా ఇబ్బందిగా వుంది. అందువల్ల ఆర్టీసి బస్సులు తమ ప్రాంగణంలోనే మలుపు తిప్పుకుని, రోడ్డులోకి ఎవరికి ఇబ్బంది కలగని రీతిలో వచ్చి కలిసేలా ఏర్పాట్లు జరగాలి.

**3. కార్పోరేట్ కాలేజీల అదుపు :**

ఎ) గాంధీ రోడ్డులోని మున్సిపల్ భవనంలోని కార్పోరేట్ కాలేజి అద్దె అగ్రిమెంట్ రద్దు చేసి, ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాలి. ఆ భవనాన్నే కార్‌పార్కింగ్ తరహాలో తీర్చిదిద్దాలి. అక్కడ పార్కింగ్ చేసే వారి నుంచి రుసుం వసూలు చేయాలి.

బి) పట్టణం నడిబొడ్డున వున్న కార్పోరేట్ కాలేజీల యాజమాన్యలతో సంప్రదించి వారిని నగరం వెలుపలకు పంపేందుకు ఒత్తిడి తెచ్చి, అవసరమైతే నగర కార్పోరేషన్ మరియు ట్రాఫిక్ అధికారులు చొరవ చూపి నిబంధనలను అమలు పరచాలి.

సి) పాఠశాలల్లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్సు ఆయా విద్యాసంస్థలు తప్పకుండా నేర్పాలి.

**4. వాహనాల కోసం ప్రైవేటు సిబ్బంది - స్లో మూవింగ్ బస్సులు**

ఎ) గాంధీరోడ్డు, చిన్నబజారు వీధి, తీర్థకట్ట వీధి, నేతాజీ రోడ్డు, ఖేరిలలో షాపింగ్ చేయటానికి నడవటానికి కూడా వీలులేని విధంగా వాహనాలు అడ్డదిడ్డగా పెటేస్తారు. ఈ వీధిలలోని టేడర్సు అసోసియేషన్లు ప్రైవేటు సెక్యూరిటీ గార్డులను పెట్టుకుని వాహనములను క్రమపద్దతిలో పెట్టించి, వాహనదారుల నుంచి అద్దె వసూలు చేయాలి. తద్వారా కొందరికి ఉపాధి లభిస్తుందీ, ప్రజలకు సౌకర్యంగానూ వుంటుంది.

బి) స్లో మూవింగు ఓపెన్ మినీ బస్సులను బిజినెస్ రోడ్లలో తిప్పుటకు ట్రేడర్సు వారి సహకారము తీసుకుని ప్రయత్నించవచ్చు.



**- పి. కృష్ణయ్య, బి.ఇ**
లోక్ సత్తా జిల్లా కార్యదర్శి
(రిటైర్డ్ ఇంజనీర్, )

**5. పటిష్టంగా వన్‌వే ట్రాఫిక్ - సిటీబస్సులు**

ఎ) ట్రాఫిక్ మీద అవగాహన కల్పించే బోర్డులను ఏర్పాటు చేయాలి. ఒన్ వే ట్రాఫిక్‌ను పటిష్టంగా అమలు పరచాలి.

బి) సిటీ బస్సు రూట్లు ప్రజలకు సౌలభ్యంగా వుండేలా క్రమబద్ధీకరించాలి. బస్సు రూట్లు తెలిపే బోర్డులు , బస్సు రూట్లు వాటి నెంబర్లు టైమింగ్స్‌తో సహా తెలియ చేయుటకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయాలి. ●